# అన్ని మంత్రములు నిందే యావహించెను

అన్ని మంత్రములు నిందే యావహించెను ।
వెన్నతో నాకు గలిగె వేంకటేశు మంత్రము ॥

నారదుడు జపియించె నారాయణ మంత్రము ।
చేరె ప్రహ్లాదుడు నారసింహ మంత్రము ।
కోరి విభీషణుడు చేకొనె రామ మంత్రము ।
వేరె నాకు గలిగె వేంకటేశు మంత్రము ॥

రంగగు వాసుదేవ మంత్రము ధృవుండు జపించె ।
సంగవించె కృష్ణ మంత్రము అర్జునుడును ।
ముంగిట విష్ణు మంత్రము మొగి శుకుడు పఠియించె ।
వింగడమై నాకు నబ్బె వేంకటేశు మంత్రము ॥

ఇన్ని మంత్రముల కెల్ల ఇందిరానాథుడె గురి ।
పన్నిన దిదియే పరబ్రహ్మ మంత్రము ।
నన్ను గావ గలిగేబో నాకు గురుడియ్యగాను ।
వెన్నెల వంటిది శ్రీవేంకటేశు మంత్రము ॥